Regd. No. H. 18

ఏడ్నిపతి 0 30 పై.

శుక్రవారం 29-5-70

AWAIT
OPENING
★★★
Bombay Dyeing
Mills Show Room
AT NELLORE

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 21

29-5-70 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
Dr. NO
జేమ్సుబాండ్
గూఢచారి చిత్రం - కలర్.

# నాయుడుగారి బలానికి ప్రతిష్ఠకు పరీక్ష

## రెండవ అభ్యర్థిగా రామగోపాలరెడ్డి: స్వతంత్రంగా ఎస్. వి. కె.!



### నెల్లూరుజిల్లా స్థానికసంస్థల నియోజకవర్గం

### ఓటరు మహాశయులకు విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి నెల్లూరుజిల్లా స్థానికసంస్థల నియోజకవర్గం రెండు స్థానాలలో వొకదానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు నన్ను నిర్ణయించిన విషయం మీకు తెలిసినదే. మన మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి, జిల్లాపరిషత్తు ఛేర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారలు నాపేరును ప్రతిపాదిస్తూ నామినేషన్లు దాఖలుచేయడం కూడా జరిగిందని మీకు మనవిచేయుచున్నాను.

నేను అనాదిగా కాంగ్రెస్‌పట్ల భక్తివిశ్వాసాలు కల్గినవాణ్ణనేది, ప్రతి ఎన్నికలోనూ జిల్లాలో కాంగ్రెసు విజయానికి అజ్ఞాతంగా పాటుపడినవాణ్ణనేది తమకు విదితమే. తమ విలువైన మొదటి ఓటును నాకు యిచ్చి, శాసనమండలిద్వారా జిల్లాకు సేవజేసేభాగ్యం కల్గించవలసిందిగా మిక్కిలిగా ప్రార్థిస్తున్నాను.

మీ అభిమానపాత్రుడు,

పాటి రామచంద్రారెడ్డి

## ఆనం వెంకటరెడ్డికూడా నామినేషన్ వేశారు!

నల్లగా, దప్పగా జరిగిపోతుందనుకున్న స్థానికసంస్థల ఎం. ఎల్. సి. ఎన్నిక, మందిపోకాన్నే పడింది. జిల్లారాజకీయాల్లో ఇటీవల మృగ్యమైన ఆసక్తిని ఈ ఎన్నిక మళ్ళీ రేకెత్తించవచ్చు. ఈమధ్య కనుమరుగైన గ్రూపు పోరాటం మళ్ళీ ప్రత్యక్షమైనా కావచ్చు. గత కొద్ది నెలల్లో వారాల్లో పాఠకులకు కరవైన కాలక్షేపం ఈ ఎన్నికవల్ల కలుగవచ్చు. ఇవన్నీ 'వచ్చు' లే సుమా!

గతవారం మేము కౌన్సిల్ రెండవ అభ్యర్థి విషయం వ్రాస్తూ ముఖ్యమంత్రి మాట ప్రకారం నాయుడుగారి మాటే చెల్లుబడి కావాలన్నాము; ఆ విధంగానే చెల్లుబడి అయింది; శ్రీ తేగా రామగోపాలరెడ్డి రెండవ అభ్యర్థిగా నిర్ణయింపబడినాడు. ఇంకో మాట కూడా అన్నాం- రామగోపాల్ సెలక్టు కావడం జరిగితే, పోటీ అనేది వుండకపోవచ్చు అని వెలిబుచ్చాము. కాని అది కేవలం ఆకాంక్షగానే నిల్చిపోయింది; పోటీ లేకపోవడమటుంచి, గట్టి పోటీయే తటస్థించింది. రంగంనుండి అదృశ్యమయ్యాడనుకున్న శ్రీ ఎస్. వి. కృష్ణారెడ్డి ప్రత్యక్షమయ్యాడు; నామినేషన్ వేశాడు.

ఈరోజువరకు శ్రీయుతులు గను పాటి రామచంద్రారెడ్డి, ఎస్. వి. కృష్ణారెడ్డి, చిరతానూరు సుబ్రహ్మణ్యం, ఆనం వెంకటరెడ్డిగారల నామినేషన్లు దాఖలైనవి. కాంగ్రెస్ రెండవ అభ్యర్థి అయిన శ్రీ తేగా రామగోపాలరెడ్డి రేపు (30 తేది) దాఖలు చేస్తారట. నామినేషన్లకు రేపటివరకు గడువున్నది కాబట్టి ఇంకెవరెవరేస్తారో చూడవలసివుంది.

రామచంద్రారెడ్డిగారి పేరును ప్రతిపాదిస్తూ ఆనం సంజీవరెడ్డి, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఆనం భక్తవత్సలరెడ్డి (ఇందుకూరుపేట సమితి ప్రెసిడెంటు), కొన్నం గడ్డ మురహరిరావు (ఇందుకూరుపేట సర్‌పంచ్) గారలు నామినేషను పత్రాలు వేశారు. ఎస్. వి. కె. నామినేషను మొదటి

—రెండవ 5 వ పేజీలో

పునఃప్రారంభం 6-6-70
అడ్మిషన్లు 1-6-70
ఆంగ్లో ఇండియన్ టీచర్ల అత్యుత్తమ శిక్షణలో ఇంగ్లీషు బోధన.
TINY TOTs
టైనీ టాట్స్
ఇంగ్లీషుమీడియం స్కూలు
(బాలికల ట్రెయినింగ్ స్కూలువద్ద)
మూలాపేట - నెల్లూరు-3.

DWARAKA
Stockists:
MAFATLAL GROUP MILLS
WHOLE SALE AND RETAIL CLOTH MERCHANTS
TRUNK ROAD—NELLORE
Telephone: 946.
Latest & Moderate Varieties Available.
Rates fixed by the Government & Mills.

